# ప్రచార ప్రహసనం

పి.వి.కృష్ణారావు

సుబ్బారావుని ఒక కదిలే అడ్వర్‌టైజ్‌మెంట్ మిషన్‌గా పిలవచ్చు. అన్ని రకాల వస్తువులకు ఉచితముగానే అడ్వర్‌టైజ్‌మెంట్ ఇస్తుంటాడు. అలా అని సుబ్బారావొక రిక్షాను, మైకును స్వంత ఖర్చులతో భరించి ఊరు, వాడ తిరిగి అరుస్తాడనుకుంటే అది పొరపాటే! అయితే మరి సుబ్బారావెలా అడ్వర్‌టైజ్‌మెంట్ ఉచితముగా ఇస్తాడబ్బా అంటే....

ఉదయం కరెక్టుగా 6 గంటలు కొట్టింది గడియారం! ఉలిక్కిపడి నిద్రలేచాడు సుబ్బారావు. లేస్తూనే గడియారం వంకచూసి చిరునవ్వు నవ్వి "మీకు నమ్మకముగా, ఖచ్చితముగా కాలాన్ని తెలిపేది, ఒక హెచ్.ఎమ్.టి గడియారం మాత్రమే, సత్వరమే హెచ్.ఎం.టి షోరూమును దర్శించండి" అని లోనికెళ్ళాడు. లోనికెళ్ళి ముఖం కడిగేందుకు బ్రష్ తీస్తూ "నైలాన్ బ్రిజిల్స్‌తో గుండ్రని మొనలు గలిగి, మీ పళ్ళ మూల మూలలను శుభ్రపరిచే, చిరకాలము మన్నే బినాకా బ్రష్‌లనే వాడండి" అంటూ "క్లోస్ అప్ ఫర్ క్లోస్ అప్స్" (సుబ్బారావుకి ప్రియురాలుగాని భార్యగాని లేకపోయినా!) అని టూత్‌పేస్ట్‌ని వేసికొని దంత ధావనం మొదలెట్టాడు. తరువాత ముఖం టవలుతో తుడుచుకుంటూ అద్దంలో చూచుకుంటూ పళ్ళికిలించి "తళతళలాడే ముత్యాలవంటి పళ్ళకు వాడండి "క్లోస్‌అప్" అంటూ హేరాయిల్ బాటిల్ తీసి "ఆయుర్వేదములో తలపండిన ఋషీశ్వరులచే, హిమగిరి ప్రాంతవ నమూలికతో తయారు చేసిన, తలను చల్లపరిచే బ్రహ్మ ఆమ్ల హేరాయిలునే వాడండి" అంటూ తలకు రాచుకున్నాడు.




"పుష్కలమైన నురుగు, చల్లని అనుభవాన్నిచ్చే మెంథాల్ షేవింగ్ క్రీమ్‌నే వాడి చూడండని" గడ్డానికి షేవింగ్ క్రీమ్ రాసి "మృదువైన, పక్షి ఈకల స్పర్శ కలిగించే, స్త్రీలు కూడా అసూయచెందేంత నునుపైన గడ్డమునకు వాడండి ప్రిన్స్ బ్లేడు" అంటూ షేవ్ చేసుకున్నాడు.

తదుపరి, స్నానానికెళ్తూ "ఆరోగ్యానికి రక్ష ఇస్తుంది లైఫ్‌బాయ్! లైఫ్ బాయ్ ఎక్కడవుందో ఆరోగ్యం అక్కడవుంది" అంటూ లైఫ్ బాయి సోపుతో స్నానము చేసి "ముచ్చటైన డిజైన్లు, మృదువైన స్పర్శ, మన్నికగల డి.సి.ఎం టవళ్ళనే వాడండని" టవలు చుట్టుకొని లోపలికొచ్చాడు. "శంఖుమార్కు లుంగీలనే వాడండి, బత్తిమార్కు బనియన్లనే ధరించండి" అంటూ ఆ రెంటినీ ధరించి అమ్మ వడ్డించిన సేమియా ఉప్మాను "రుచికి, శుచికి శ్రేష్ఠమైన మెగి సేమియానే వాడిచూడండి" అంటూ భుజించి "చిక్కని, శ్రేష్టమైన రూబీడస్ట్ టీ రోజంతా మిమ్మల్ని ఉత్సాహవంతంగా వుంచుతుం"దంటూ టీ సేవించి "సినీయాక్టర్లకు బట్టలు డిజైను చేసే "యాక్స్" టైలర్ల వద్దనే మీ బట్టలు కుట్టించండి" అనుకుంటూ "పేరెన్నికగన్న, నాణ్యతకు, మన్నికకు మారుపేరైన, బహుదూరపు బాటసారి! "బాటా" వారి పాదరక్షలే మీకు శ్రీరామరక్ష" అంటూ చెప్పులేసుకొని వీధిన పడ్డాడు.

వీధి మలుపులో కిళ్ళీ కొట్టు దగ్గర ఆగి "కార్యసాధకులకు తృప్తినిచ్చేది చార్మినార్!" అని చార్మినార్ సిగరెట్ వెలిగించి "గతుకుల బాటపైన, సాఫీ మార్గములో ఒకేలా నడిచే (?) హెర్క్యులెస్ సైకిల్ అన్నిటికన్నా మిన్న" అనుకుంటూ సైకిలెక్కాడు.

రోడ్లన్నీ సర్వే చేసి, అలసిసొలసి మధ్యాహ్నం ఇంటికొచ్చిన సుబ్బారావు "అలసిసొలసిన మీకు తక్షణ శక్తినిచ్చే (అడ్వర్‌టైజ్‌మెంట్లిచ్చేందుకా? రోడ్లు సర్వే చేసేందుకా) గ్లూకోన్ 'డి'నే త్రాగండి" అని ఒక గ్లాసు గ్లూకోస్ వాటర్ త్రాగి "ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారమెంతో ఇష్టం అందరికీ" అనుకుంటూ భోంచేసి "లక్షలాది ప్రజలు మక్కువతో సేవించేది త్రివేణి వక్కపొడి" అంటూ రెండు వక్కపలుకులు నోటిలో వేసికొని నములసాగేడు.

సాయంత్రం నిద్ర లేచిన సుబ్బారావు "మధురమైన, స్పష్టమైన ధ్వనులకు, సంగీత శ్రవణమునకు "ఫిలిప్స్"ను మించింది లేదని" రేడియో ఆన్ చేసి పాటలు వినసాగేడు. సాయంత్రం యథాప్రకారం రోడ్లసర్వే అయిందనిపించి ఇంటికొచ్చిన సుబ్బారావుని తండ్రి దులిపేశాడు, 'పనిపాటలేకుండా, ఉద్యోగ

ప్రయత్నాలేమి చేయకుండా, ప్రతిదానికి అస్పష్టంగా గొణుగుకుంటూ ( అడ్వర్ టైజ్ మెంట్లని తెలియడాయనికి) నీ వుద్దరించేదేమిటని?''

తిట్లతో తలభారమెక్కిన సుబ్బారావు ''మీరు తలనొప్పితో బాధపడుతున్నారా! అయితే రెండు అనాసిన్ మాత్రలు వేసికోండి, తలనొప్పి చిటికెలో మాయం!'' అనుకొంటూ రెండు బిళ్లలు మ్రింగి ''తరతరాలుగా, సాంప్రదాయ సిద్ధంగా వస్తున్న అమృంతాజనము''ను తలకు రాచుకొని, అన్నం తినకుండా అలిగి డిసియవ్ం వారి దుప్పటిని ముసుగుతన్ని, హెచ్ఎవ్ంటి గడియారం 9 గంటలు కొడుతుండగా నిద్రపోయాడు.

ఇప్పుడు చెప్పండి మరి! సుబ్రావ్! అడ్వర్ టైజ్ మెంట్ మెషీన్ కాదా! ఉచితముగా అతడు ప్రచారం చేయలేదా! పోతే రాబోయే శ్రీమతికివన్నీ విని తలపోటు వస్తే, వాడండి ఆస్ప్రో, అమృతాంజనమని సుబ్బారావు ఆమెకి చికిత్స చేయడా!

*



మధ్యాహ్నపు లీలానంద సుబ్రమణ్యస్వామి (విశాఖపట్టణం)


# తలనొప్పు లెన్నెన్నో



## చికిత్స ఒకటి!

# అనాసిన్

### దీన్లో బాధనివారణశక్తి ఎక్కువగా ఉంది

వెంటనే ఉపశమనం యివ్వడం కోసం అనాసిన్‌లో, ప్రపంచమంతటా డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే బాధానివారక ఔషధాలు మరింత ఎక్కువగా ఉన్నాయి.

తలనొప్పి, జలుబు, పడిశెం, ఫ్లూ, నడుం నొప్పి, కండరాల నొప్పి, పంటి నొప్పి, వీటికోసం చాలా బాగా పనిచేస్తుంది.

కేవలం అనాసిన్ పైనే విశ్వాసం ఉంచండి.

**ఇప్పుడు సురక్షితమైన ఫాయిల్ ప్యాకింగ్‌లో**




భారతదేశపు నం. 1 నొప్పిని నివారించే ఔషధం

* Licensed user of T.M.: Geoffrey Manners & Co. Ltd. GM-1-84 TL